

# సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

శనివారం 20 డిసెంబర్ 2025 పేజీలు 8




# అర్హులైన ప్రతి విద్యార్థికి సంక్షేమ పథకాలు అందాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:**
ప్రభుత్వ విద్య, సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి విద్యార్థికి పూర్తిస్థాయిలో అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఇలాత్రిపాఠి ఆదేశించారు. ప్రీమెట్రిక్ స్కాలర్షిప్ లపై శనివారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో విద్య, సంక్షేమశాఖలు, లీడ్‌బ్యాంకు అధికారులతో సమావేశం నిర్వహించారు. స్కాలర్షిప్ దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన, అర్హత, నిర్ధారణ, బ్యాంకుఖాతాల ధ్రువీ కరణవంటి అన్ని దశలను సమయపాలనతో పూర్తిచేయాలని సూచించారు. ప్రత్యేకంగా బ్యాంకు ఖాతాల అనుసంధానంలో లోపాలు, ఆధార్ సీడింగ్ సమస్యల వల్ల విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా లీడ్ బ్యాంక్ అధికారులు చర్యలు తీసుకోవాలని చెప్పారు. 50 శాతం దరఖాస్తులు పూర్తిచేసిన మండలాలు 100% పూర్తి చేసే విధంగా ప్రయత్నం చేయాలని ఎం ఈ ఓ లకు ఇచ్చిన టార్గెట్ ను పూర్తి చేయాలని కోరారు . జిల్లాలో 6 శాతంఉన్న స్కాలర్షిప్ దరఖాస్తులను 60% పూర్తిచేసినందుకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జిల్లా కు అభినందనలు తెలియజేశారని, ఇది అందరి సమిష్టి కృషి అని తెలిపారు. 100% దరఖాస్తులు పూర్తిచేసిన తిరుమలగిరి సాగర్ ఎం ఈ ఓ ను కలెక్టర్ అభినందించారు. విద్యాశాఖ, సంక్షేమ శాఖ అధికా రులు విద్యాసంస్థల స్థాయిలో అవగాహన కల్పిస్తూ విద్యార్థులు స్కాలర్షిప్లకు దూరం కాకుండా పర్యవేక్షణ చేసి స్కాలర్షిప్ అందే విధంగా చూడాలని అన్నారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జే .శ్రీనివాస్,జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి ,జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శశికళ లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్ శ్రామిక్, తదితరులు ఉన్నారు.

# కేటీఆర్ నువ్వెన్ని ప్రయత్నాలు చేసిన బీఆర్ఎస్ ఇక లేదు

## ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్:** కేటీఆర్ ను చూస్తే జాలేస్తుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే- డీసీసీ అధ్యక్షుడు బీర్ల అయిలయ్య హైదరాబాద్ లోని సీఎల్పీ లో శుక్రవారం రోజు జరిగిన మీడియా సమావేశంలో పాల్గొని మాట్లాడారు.సర్పంచ్ ఎన్నికల్లో చిత్తు చిత్తుగా ఓడిపోయినా ఆయన విజయోత్సవాలు, ఆత్మీయ సమ్మేళనాల పేరు జిల్లాల పర్యటనలకు వెళ్లడం చూస్తే నవ్వు వస్తుందన్నారు.అసమర్థుడి జీవ యాత్ర లాగా కేటీఆర్ టూర్లున్నాయి.ఓడిపోయిన సర్పంచ్ లను ఓదార్చడం కోసం ఆయన ఓదార్పు యాత్రలు చేస్తున్నట్లుంది..కవిత దెబ్బకు కూలిపోతున్న పార్టీని కాపాడుకోవడానికి కేటీఆర్ నానా పాట్లు పడుతున్నాడు..పార్టీ చిత్తుగా ఓడిపోయిన తర్వాత విజయోత్సవ సభలు నిర్వహిస్తున్న తీరు (మిగతా వార్త 2వ పేజీలో)

# ఆండాళ్ అమ్మవారి ఊంజల్ సేవ



**యాదగిరి కొండ, మేజర్ న్యూస్:**యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శుక్రవారం స్వామి అమ్మవార్లకు నిత్య కైంకర్యాలు, అమ్మవారికి ఊంజల్ సేవ పర్వాలను అర్చకులు శాస్త్రోక్తంగా చేపట్టారు.సాయంత్రం ఆలయంలో ఆండాళ్ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి, ఉంజల్ సేవ నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేక అలంకరణ చేశారు.వివిధ రకాల పూలతో, తులసి దళాలతో,పూజలు చేపట్టారు. ఆలయ అర్చకులు ఊంజల్ సేవలో, కొలువై ఉన్న ఆండాళ్ అమ్మవారికి హారతినిస్తూ కీర్తన చేశారు. వేదమంత్రోచ్ఛారణల మధ్య మంగళ వాయిద్యాల సన్నాయి మేళంనడుమ అమ్మవారికి ఉంజల్ సేవ మహోత్సవం కోలాహలంగా నిర్వహించారు.మొదటగా శ్రీ మన్యు సూక్త పారాయణం జరిపారు. ప్రత్యేకంగా బంగారంతో తయారుచేసిన 108 పుష్పాలను శ్రీవారి సన్నిధిలో ఉంచి వాటితో అర్చన జరిపారు.తిరువీధిసేవ అనంతరం అమ్మవారిని ఆలయం లోని అద్దాల మండపంలోని ఉయ్యాలలో శయనిపు చేయించారు. గంట పాటు వివిధ రకాల పాటలతో అమ్మవారిని కొనియాడుతూ, లాలి పాటల కోలాహలం కొనసాగింది.వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు శ్రీ స్వామి అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు.శుక్రవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన 17,49,812/- ఆదాయం వచ్చినదని ఆలయ అధికారులు తెలిపారు.

# ప్రాణాలు కాపాడటమే లక్ష్యం

### ఈనెల 22న విపత్తుల నిర్వహణ మాక్ ఎక్సరైజ్ విజయవంతంగా నిర్వహించాలి

### ముందస్తు అప్రమత్తత ద్వారా విపత్కర సమయాల్లో ప్రాణ నష్టాన్ని నివారించవచ్చు

### సిఎస్ రామకృష్ణారావు



**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** ముందస్తు అప్రమత్తత తో విపత్తుల సమయంలో ప్రాణ నష్టాన్ని నివారించవచ్చునని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణావు అన్నారు. శుక్రవారం, ప్రక ృతి విపత్తుల నిర్వహణకు సంబంధించి మాక్ ఎక్సర్సైజ్ కార్యక్రమ నిర్వహణ, వైపరీత్యాల నివారణ నిర్వహణ చర్యలపై సిఎస్ రామకృష్ణావు, జాతీయ విపత్తుల నిర్వహణ ప్రాధికార సంస్థ (నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటి) అధికారులతో కలిసి, రాష్ట్రం లోని అన్ని జిల్లాలకలెక్టర్లతో హైద్రాబాద్‌నుండి వీడియో కానారేన్స్ సమావేశం నిర్వహించారు. ఈనెల 22న విపత్తులనిర్వహణ మాక్ ఎక్సర్సైజ్ ను విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్‌లను ఆయన ఆదేశించారు. ముందస్తు అప్రమత్తత ద్వారా విపత్కర సమయాల్లో ప్రాణ నష్టాన్ని నివారించడంతోపాటు, ఆస్తి నష్టాలు తగ్గించగలుతామని చెప్పారు. ఇందుకోసం అవసరమైన అన్ని సాధనాలు వినియోగించుకోవాలని స్పష్టం చేశారు. వైపరీత్యాల సమయంలో ప్రాణాలు కాపాడటమే లక్ష్యంగా పనిచేయాలని తెలిపారు. విపత్తుల సమయంలో సుమారు 35 శాఖలు సమన్వయంతో మెలగాలని తెలిపారు. వర్షపాతం, ప్రాజెక్టుల నీటిమట్టం, నీటి విడుదల, వంతెనలు, రోడ్ల స్థితి వంటి అంశాల రియల్ టైమ్ సమాచారం ప్రజలకు చేరవేయాలని చెప్పారు.అత్యవసర సమయాల్లో ప్రజలకు అవసరమయ్యే అన్ని సేవల టోల్ ఫ్రీ నంబర్ల సమాచారం ప్రజలందరికీ తెలిసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పారిశుధ్య నిర్వహణ, వైద్య సేవలు అనేవి వైపరీత్యాల సమయంలో అత్యంత కీలకమని అన్నారు. రాష్ట్రంలోని ఎస్డిఆర్‌ఎఫ్ బృందాలకు ఎన్డిఆర్‌ఎఫ్ బృందాలు సహకారం అందిస్తాయని తెలిపారు. అవసరమైతే అత్యవసర సమయాల్లో హెలికాప్టర్ సేవలు వినియోగించుకోవచ్చని అన్నారు. ఈ వీడియో కానారేన్స్ లో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, రెవిన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ , ఏఎస్పి రమేష్ ,జడ్పీ సీఈవో శ్రీనివాసరావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి అగ్నిమాపక శాఖ అధికారి సందీప్ కుమార్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

# యూరియా బుకింగ్ ఇక మొబైల్ లోనే..

## రాజపేట రైతు వేదికలో అవగాహన కార్యక్రమం



**రాజపేట, మేజర్ న్యూస్ :** యూరియా కోసం ఇకపై రైతులు దుకాణాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని, ఇంట్లో నుంచే మొబైల్ ద్వారా యూరియా బుక్ చేసుకోవచ్చని రాజపేట మండల వ్యవసాయ అధికారి పద్మజ తెలిపారు. శుక్రవారం రాజపేట రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. రైతులు తమ ఫోన్ లో ప్లే స్టోర్ నుంచి ఈ యాప్ ను డౌన్లోడ్ చేసి, మొబైల్ నెంబర్ తో లాగిన్ అయి, పట్టాదార్ పాస్ బుక్ నెంబర్ నమోదు చేసి, పంట వివరాలు ఎంటర్ చేస్తే తమ పంటకు ఎంత యూరియా అవసరమో ఆ మేరకు సంచులు బుక్ చేసుకోవచ్చని వివరించారు. చిన్న రైతులకు ఒకే విడతలో, మరియు పెద్ద రైతులకు విడతల వారీగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు, పట్టేదారు పాసు బుక్ కు మొబైల్ నెంబర్ అప్డేట్ చేసుకోవాలని తెలిపారు. యూరియా బుక్ చేసుకుని 24 గంటల్లో తమకు నచ్చిన డీలర్ దగ్గర లేదా సొసైటీల వద్ద కొనుగోలు చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ లు, రైతులు, డీలర్లు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



**కనగల్, మేజర్ న్యూస్:** మండలంలోని ధర్వేశిపురం వద్ద గల శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో భక్తులు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం ముందున్న శివుని విగ్రహానికి కొబ్బరికాయలు కొట్టి ముక్కులు తీర్చుకున్నారు. కుంకుమార్చనలు అభిషేకాలు నిర్వహించారు. మరి కొంతమంది భక్తులు బోనాలతో వచ్చి డప్పు చప్పుల నడుమ ఆలయ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి ఇష్టమైన నైవేద్యం సమర్పించారు. కోరిన కోరికలు నెరవేరాలని ముడుపులు కట్టి మొక్కలు తీర్చుకున్నారు. భక్తులు కనుగుణంగా ఆలయ సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో అర్చక స్వాములు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నేరడ ,గాదిరెడ్డిపల్లి బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి



చిట్యాల, మేజర్ న్యూస్: చిట్యాల మండలం నెరడ గ్రామ పరిధిలోని ఎస్ఎల్బీసీని ఇష్టారీతిన తవ్వేసి.. రైతులను ఇక్కట్లకు గురి చేస్తున్నారంటూ బీజేపీ నేరడ నాయకులు కాసోజు శంకరాచారి ఆగ్రహం వ్యక్తం చేశారు .నేరడ – గాదిరెడ్డిపల్లి గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయని, విజయవాడ హై వేకు చేరుకోవాలంటే ఊరంతా తిరగాల్సి వస్తుందని, రైతులు ఆందోళనకు గురవుతున్నారని వ్యాఖ్యానించారు. నేరడ గ్రామానికి చెందిన రైతులు దుబ్బాక వెంకట్ రెడ్డి (రైస్ మిల్), గంజి కృష్ణయ్య, పెద్దగొల్ల సత్తయ్యలతో కలిసి కాలువను పరిశీలించిన శంకరాచారి జిల్లా మంత్రి, ఇరిగేషన్ శాఖ మంత్రి అయిన ఉత్తమ్ కుమార్ రెడ్డి, కలెక్టర్, అధికారులు తక్షణం స్పందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తి అయినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు. 3 కిమీ.ల కోసం 8 కిమీ. తిరగాలా సారు అని వాపోయారు. బ్రిడ్జ్ నిర్మాణం జరిగితే రైతులకు ఎంతో ఉపయోగం అని, వెంటనే చర్యలు చేపట్టాలని లేదంటే రైతులతో కలిసి మహా ధర్నా చేపడతామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పిల్లలమర్రి రమేశ్, ప్రిన్స్ రమేశ్, నరేశ్, ఆవుల శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్‌కు సన్మానం



**హాలియా, మేజర్ న్యూస్ :** లింగాలవిజయ్ ఆధ్వర్యంలో పీఏ పల్లి మండలం అక్కంపల్లి గ్రామ సర్పంచ్‌గా గెలిపొందిన మద్దిమడుగువినోద్‌ను స్నేహితులు, కార్యకర్తలు, శుక్రవారం శాలువాతో ఘనంగా సన్మానించారు. తదనం తరం స్వీట్లు తినిపించుకోని బాణా సంచులు కాల్చి సంబరం చేసుకో వడం జరిగినది. నామీద నమ్మకంతో నన్ను అధిక మెజారి తోటి గెలిపించి నందుకు అంబేద్కర్ ఆశయాలను నెరవేరుస్తానని,విద్య, ఆరోగ్యం గ్రామ సమస్యలు, ఏది ఉన్నా తీరుస్తానని వాళ్లకి సేవ చేసుకుంటానని కృతజ్ఞతతో తెలియపరుస్తున్నాను. ఈ కార్యక్రమంలో బూడిద విజయ్, గడ్డమీది సైదయ్య, కనకరాజు చంద్రయ్య, గార్లపాటి శేఖర్, బూడిద శ్రీరామ్, ఇస్రం విజయ్, నామలింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహా అన్నదానం



**నేరేడుచర్ల,మేజర్ న్యూస్:** శ్రీవాసవి కాన్యకా పరమేశ్వరి సేవా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం అమావాస్య సందరరేగా సుమారు 800 మందికి దాతల సహకారంతో "మహా అన్నదానం " కార్యక్రమం నిర్వహించినట్లు కమిటీ తెలిపింది. నేరేడుచర్ల పట్టణంలో దాతల సహకారంతో గత 12 నెలలు గా అన్నదాన కార్యక్రమము నిర్వహిస్తున్నామని, సహకరించిన దాతలకు సేవ కమిటి ధన్యవాదాలు తెలిపింది.ఈ కార్యక్రమంలో రాచకొండ శ్రీనివాసరావు, కొత్త లక్ష్మణ్,కందిబండ శ్రీనివాసరావు, ఊట్కూరు నటరాజు, ఉప్పల పుల్లయ్య, పోలిశెట్టి వెంకటేశ్వర్లు, ఓరుగంటి గణేష్,పోతుగంటి సత్యనారాయణ,గుండా సత్యనారాయణ,నీలా రామ్మూర్తి,పాల్వాయి గోపాలక ృష?,తడకమల్ల పరమేష్ ,నోముల రామారావు, చారుగుండ్ల వెంకటేశ్వర్లు, రాచకొండ రవి,చిట్టిపోలు కామేశ్వరరావు,ఇమ్మడి వెంకటేశ్వర్లు,సాయి శ్రీరామ్, వీరవెల్లి శ్రీలత,లక్ష్మీ శివాని తదితరులు పాల్గొన్నారు.

## బి.ఆర్.యస్ పార్టీ బలోపేతానికి కృషి యం.సి కోటిరెడ్డి



**హాలియా, మేజర్ న్యూస్:** నాగార్జునసాగర్ నియోజకవర్గం హాలియా పట్టణంలో ఇటీవలజరిగిన సర్పంచ్ ఎన్నికలలో భాగం గా.బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ ఎన్నికలలో ఘన విజయం సాధించిన. సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న నల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి .ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఇటీవల స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల లో సర్పంచులుగా మరియు ఉప సర్పంచులుగా,వార్డ్ మెంబర్లుగా విజయం సాధించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా నా ప్రత్యేక అభినందనలు. గత శాసన సభ, పార్లమెంట్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ కొంత బలహీనం గా కనబడ్డది. కానీ రెండు సంవత్సరాల కాంగ్రెస్ అసమర్థత పరిపాలన తరువాత స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ తన సత్తాను చాటిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వారు అంచనా వేసిన ఫలితాలు గానీ, ఆశించిన ఫలితాలు గానీ రాలేదని స్పష్టంగా అర్థమవుతుంది.తెలంగాణ రాష్ట్రంలోని అధికార కాంగ్రెస్ పార్టీ దౌర్జన్యంతో,బెదిరింపులతో పోలీసులను అడ్డం పెట్టుకొని, ఎన్నికలను నిర్వ హించడం జరిగింది.ఈ కష్టకాలంలో పార్టీకి వెన్నుదండగా ఉన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. పార్టీ బలోపేతానికి గాని,పార్టీ నాయకుల సమస్యలకు గాని శాసనమం డలి సభ్యుడిగా నాగార్జునసాగర్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ శ్రేణులకు అవసరాలకు తీర్చడానికి ఉంటానని తెలిపారు.

## రమేష్ రాజుకు సన్మానం



మునగాల, మేజర్ న్యూస్ : ఆకుపావల గ్రామాన్ని అభివృద్ధి చేసే విధంగా సర్పంచ్ విలాస వసుంధర కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి కోరారు, శుక్రవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నూతనంగా ఎన్నికైన వసుంధర రమేష్ రాజును ఘనంగా శాలువాతో సత్కరించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో మండలంలోని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి తరపున అత్యధిక మెజార్టీ సాధించిన వ్యక్తి అని కొని యాడారు, గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించి ప్రజాల సహకారంతో మరింత సేవలు అందించాలని రమేష్ రాజుకు సూచించారు, ఈ కార్యక్రమంలో కేశగాని వెంకటేశ్వర్లు, కేశ గాని నాగేశ్వరావు, మీసాల సురేష్, పచ్చిపాల బాలకృష్ణ, మాజీ ఎంపీటీసీలు జిల్లా వెంకటేశ్వర్లు, చింతల శీను, కాసాని నారాయణ పోలంపల్లి వెంకటేశ్వర్లు, సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దిర్శించర్ల సర్పంచి బుర్రి శ్రీనుకు సన్మానం



**నేరేడుచర్ల,మేజర్ న్యూస్:**నేరేడుచర్ల ధాన్యం కమిషన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం తోటి వ్యాపారస్తుడైన దిర్శించర్ల సర్పంచిగా ఎన్నికైన బుర్రి శ్రీను ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాచకొండ శ్రీనివాసరావు, నీలా శ్రీనివాసరావు, భువనగిరి అంజయ్య, మా శెట్టి సైదయ్య, పోలిశెట్టి వెంకటేశ్వర్లు, యాదా అనిల్,పానుగంటి సోమాచారి, మాదూరి కార్తీక్,పోలిశెట్టి రాము, గరిణె సతీష్, గుంటూరు శ్రీనివాస్, గుంటూరు మధు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బెదిరింపులకు బిజెపి భయపడే ప్రసక్తే లేదు



**మునుగోడు,మేజర్ న్యూస్:**కాంగ్రెస్ పార్టీ బెదిరింపులకు దేశం కోసం ఏర్పాటైన బిజెపి పార్టీ ఏనాడు భయపడే ప్రసక్తే లేదనీ బిజెపి మునుగోడు మండల పార్టీ అధ్యక్షుడు పెంబల్ల జానయ్య స్పష్టం చేశారు.శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలను కాంగ్రెస్ పార్టీ మాయ మాటలు చెప్పి,మోసం చేసి అధికారంలోకి వచ్చిందని ఆయన ఆరోపించారు.ఎన్నికల ముందు 420 హామీలు6 గ్యారంటీలని అని చెప్పి ఇంత వరకు ఏ ఒక్కటి అమలు చేయలేని తీవ్రంగా విమర్శించారు.కోర్టు తీర్పులో దోషిగా నిరూపించబడిన వ్యక్తి తన ప్రధాని పదవి కోసమే రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి దేశ వ్యాప్తంగా భయంకరమైన ఎమర్జెన్సీ విధించి, లక్షలాదిమంది ప్రజలను జైల్లో పెట్టిన పేరుతో సంక్షేమ పథకాలను ప్రకటించి తెలంగాణా ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బ తీస్తూ న్నారనీ మండి పడ్డారు.తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు.మీ బెదిరింపులతో హిందువులను అంతం చేద్దామని చూస్తున్న కాంగ్రెస్ పార్టీనీ అంతం చేయడమే బిజెపి పంతం అన్నారు.దేశ వ్యాప్తంగా ప్రధాని నరేం ద్ర మోదీ నేతృత్వంలో అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను క్షేత్ర స్థాయిలో ప్రతి ఒక్కరికి చేరుతున్నాయన్నారు.

# మున్నూరు కాపు సంఘానికి నరసయ్య సేవలు ప్రశంసనీయం



**చిలుకూరు, మేజర్ న్యూస్:** చిలుకూరు బిఆర్ఎస్ నాయకులు కీర్తిశేషులు కస్తూరి నర్సయ్య మున్నూరు కాపు సంఘానికి చేసిన సేవలు ప్రశంసనీయమని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుట్టం పురుషోత్తమరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆవుల రామారావు, రాష్ట్ర కార్యదర్శి ఇందూరు తిరుపతి తదిత రులు కొనియాడారు. కమ్యూనిస్టు పార్టీ కుటుంబంలో జన్మించి అనేక వామపక్ష ఉద్యమాల్లో క్రియాశీలక క్రియాశీలక పాత్ర వహించారన్నారు. తొలి, మలిదశ తెలంగాణఉద్యమాలలో పాల్గొని, ప్రజల ఆకాంక్ష మేరకు కెసిఆర్ నాయకత్వం లో టిఆర్ఎస్ పార్టీలో చేరి తెలంగాణ సాధనలో తన పాత్ర నిర్వహించారన్నారు. ఆయన రాజకీయంగానే కాకుండా ప్రజా సమస్యల పట్ల అవగాహన కలిగి అన్ని రాజకీయ పక్షాలతో సామరస్యభావంతో ముందుకు సాగారన్నారు. నరసయ్య అకాల మృతి పట్ల ప్రగాఢ శ్రద్ధాంజలి ఘటించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలియజేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ మున్నూరు కాపు సంఘ నాయకులు జాబి శెట్టి చంద్రమౌళి, పాలేటి రామారావు, కోలా ఉపేందర్ రావు, బండ్లకోటయ్య,ఏనుగుల వీరాంజనేయులు, పొట్ట జగన్మోహన్రావు, సన్నీరు మురళి, పి గంగాధర్, గంటం రవి ,కస్తూరి సైదులు, అంజయ్య, రాములు, సత్యనారాయణ, నాగేశ్వరరావు, భద్రం రాజు పిచ్చయ్య, వెలగొండ బిక్షమయ్య, సత్యం, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు "ధ్యానం" పట్ల అవగాహన కార్యక్రమం



**కోదాడ, మేజర్ న్యూస్**ః కోదాడ పట్టణంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో హార్ట్ ఫుల్ నెస్ కోదాడ శాఖ వారి సారధ్యంలో , డిసెంబర్ 21 "ప్రపంచ ధ్యాన దినోత్సవం" సందర్భంగా విద్యార్థులకు శాంతి, కరుణ, మరియు ఐక్యత కోసం శుక్రవారం ఒకే ప్రపంచం ఒకే హృదయం భావన, ధ్యానం వలన కలిగే పరివర్తన గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. చీకటి నుండి వెలుగుకు మారడానికి, మరింత ప్రశాంతమైన ప్రపంచం కోసం, ప్రపంచవ్యాప్తంగా సహజ పరివర్తన మరియు పునరుద్ధరణ దినం డిసెంబర్ 21, రాత్రి 8 గంటలకు 20 నిమిషాల పాటు హార్ట్ ఫుల్ నెస్ ధ్యానం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో హార్ట్ ఫుల్ నెస్ టీం సిబ్బంది శివరామకృష? ప్రసాద్, వెంకట్ రెడ్డి, పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు డి. మార్కండేయ ఉపాధ్యాయులు బడుగుల సైదులు, ఎం. చిన్నప్ప విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రూప్ 3 విజేతకు సన్మానం



**హుజూర్ నగర్ టౌన్, మేజర్ న్యూస్**ః హుజూర్ నగర్ పట్టణానికి చెందినటువంటి పేదింటి బిడ్డ నర్సింగ్ విజయ్ కుమార్ గౌడ్ ఎక్సైజ్ శాఖలో జూనియర్ అసిస్టెంట్ గా నియామకమైన సందర్భంగా హుజూర్ నగర్ బిజెపి పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ మరియు 15వ వార్డు యూత్ వారి ఆధ్వర్యంలో నర్సింగ్ విజయ్ కుమార్ గౌడ్ ని కలిసి శుభాకాంక్షలు తెలిపి అతనిని సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా కొండ హరీష్ గౌడ్ మాట్లా డుతూ నర్సింగ్ విజయ్ చాలా పేద కుటుంబం నుంచి వచ్చాడని తాను చిన్నప్పటి నుంచి కూడా చదువులో అందరికంటే ముందుండేవాడని, తను ఇప్పటివరకు కూడా చాలా కష్టపడి ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ చదువుకున్నాడని, ఇదే సమయంలో కష్టానికే కష్టం అన్నట్లుగా వాళ్ల నాన్నగారు కాలం చేసినప్పటికీ కూడా అధైర్య పడకుండా పట్టువదలని విక్రమార్కుడిలాగ కష్టపడి తను శుక్రవారం ఈ ఉద్యోగానికి ఎంపిక అవ్వడం చాలా గర్వకారణం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సోమగాని నరసింహా గౌడ్, పొనుగుపాటి వెంకటేశ్వరరావు, రాతికింది వీరబాబు, బద్దుల నరేష్, కిట్టు, ఐల సాయి, అయిల అజయ్, నర్సింగ్ వినోద్, అఖిల్, లింగం నరేష్, పొనుగుపాటి విజయ్, గ్యాస్ వెంకటి, బత్తిని సత్యనారాయణ, మట్టపల్లి యాలాద్రిపాల్గొన్నారు.

## మున్నూరు కాపు కులస్తులు ఐక్యంగా ఉండాలి.



**కోదాడ, మేజర్ న్యూస్**ః మున్నూరు కాపు కులస్తులంతా ఐక్యంగా ఉండాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పూటం పురుషోత్తమరావు పటేల్ అన్నారు. శుక్రవారం రాష్ట్ర అధ్యక్షుడిగా ఇటీవల ఎన్నికై కోదాడకు తొలిసారిగా వచ్చిన సందర్భంగా స్థానిక మున్నూరు కాపు సంఘం నాయకులు ఆయనను అభినందిస్తూ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాపు కులస్తులు ఎవరు ఏ పార్టీలో ఉన్నా రాజకీయాలకు అతీతంగా అంతా ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పొట్ట జగన్మోహన్ రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆవుల రామారావు, కార్యదర్శి ఇందూరి తిరుపతి పటేల్, నాయకులు పాలేటి రామారావు, మాజీ జెడ్పిటిసి కోలా ఉపేందర్, మాజీ ఎంపీపీ బండ్ల కోటయ్య, సన్నీరు మురళి, పోరా వెంకటేశ్వర్లు, కస్తూరి రాములు, ఆవుల రంగారావు, పసుపులేటి నరసింహారావు, వి వీరాంజనేయులు, పొట్ట కిరణ్, భూతం రవి పాల్గొన్నారు.

## జాతీయ మెగా లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి



**మునగాల మేజర్ న్యూస్ :** ఈ నెల 21 వ తేదీన జరగనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని మున గాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృషా?రెడ్డి శుక్రవారం పత్రిక సమావేశంలో విజ్ఞప్తి చేశారు. జాతీయ మెగా లోక్ అదాలత్ ద్వారా త్వరితగతిన, ఇరువైపుల సమ్మతితో సమస్యలను పరిష్కరించుకునే అవకాశం అందుబాటులో ఉందని తెలిపారు. రాజీ చేసుకునే అవకాశమున్న వివిధ రకాల కేసులు క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదాలు, ఆస్తి విభజన కేసులు, వైవాహిక జీవితం, కుటుంబ సమస్యలకు సంబంధించిన కేసులు, డ్రంకన్ డ్రైవ్, మోటారు వాహన చట్ట ఉల్లంఘనలు, చెక్ బౌన్స్ కేసులు, బ్యాంకు రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం మొదలగు కేసులు పరిష్కరించుకోవచ్చు అని వివరించారు. కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని వృథా చేసుకోవద్దని అన్నారు. న్యాయశాఖ అందిస్తున్న ఈ అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని సూచించారు.

## జాతీయ మెగా లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి

**సూర్యాపేట రూరల్ మేజర్ న్యూస్:** ఈ నెల 21 వ తేదీన జరగనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవా లని సూర్యాపేట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ విజ్ఞప్తి చేశారు. జాతీయ మెగా లోక్ అదాలత్ ద్వారా త్వరితగతిన, ఇరువైపుల సమ్మతితో సమస్యలను పరిష్కరించుకునే అవకా శం అందుబాటులో ఉందని తెలి పారు. రాజీ చేసుకునే అవకాశమున్న వివిధ రకాల కేసులు క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదాలు, ఆస్తి విభజన కేసులు, వైవాహిక జీవితం, కుటుంబ సమస్యలకు సంబంధించిన కేసులు, డ్రంకన్ డ్రైవ్, మోటారు వాహన చట్ట ఉల్లంఘనలు, చెక్ బౌన్స్ కేసులు, బ్యాంకు రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం మొదలగు కేసులు పరిష్కరించుకోవచ్చు అని వివరించారు. కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని వృథా చేసుకోవద్దని అన్నారు. న్యాయశాఖ అందిస్తున్న ఈ అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని సూచించారు.

## మాడ్గులపల్లి ఉపసర్పంచ్ గా మల్లేపల్లి.వెంకన్న ఏకగ్రీవ ఎన్నిక



**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:** మండలకేంద్రమైనమాడ్గులపల్లి గ్రామపంచాయతీకిజరిగిన ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన నేలపట్ల లక్ష్మయ్య పై అధికార కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి అరూరి నరేష్ గెలుపొందారు. గ్రామ పంచాయతీలో 10 వార్డులకు గాను ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు 6 వార్డు లలో గెలుపొందగా 4 వార్డులలో అధికార కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందారు. ఉద్రిక్తత వాతావరణంలో వాయిదా పడుతూ వస్తున్న ఉపసర్పంచ్ స్థానానికి జరిగిన ఎన్నికలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన మల్లెపల్లి వెంకన్న ను ఉప సర్పంచ్ గా వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ గా ఎన్నికైన మల్లేపల్లి వెంకన్న ను భారత రాష్ట్ర సమితి నాయకులు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామపంచాయతీ అభివృద్ధికి అందిస్తున్న నిధులను సక్రమంగా వినియోగించి గ్రామాభివృద్ధి సాధించేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. తన ఎన్నికకు సహకరించిన స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులకు గ్రామపంచాయతీ వార్డు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## కక్షపూరిత రాజకీయాలు నన్ను మనోవేదనకు గురిచేశాయి



**మునుగోడు,మేజర్ న్యూస్:** ఒక్కడిని చేసి కక్షపూరిత రాజకీయాలే నన్ను మనోవేదనకు గురి చేశాయనీ మండలంలోని గుండ్లోరి గూడెం గ్రామానికి చెందిన 6వ వార్డు సభ్యులు వర్రే సింహాద్రి ఒక ప్రకటనలో తెలిపారు.శుక్రవారం పార్టీ సస్పెండ్ చేయడంపై ఆయన స్పందిస్తూ నా అనుకున్న వాలే నన్ను మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.నన్ను ఒక్కడిని వేలుపెట్టి చూపించినట్టుగా నాకు నా తోటి వ్యక్తులే నాకు సపోర్ట్ చేయనందున ఉప సర్పంచ్ ఎన్నికలో నిర?యం తీసుకున్నాను తేల్చి చెప్పారు.అంతే తప్ప ఎవరి దగ్గర డబ్బులకి ఆశించి నేను ఈ నిర?యం తీసుకోలేదనీ స్పష్టం చేశారు.నేను ఏ పార్టీకి అమ్ముడు పోలేదనీ ఏ వ్యక్తికి అమ్ముడుపోలేదనీ తెలిపారు.నాపై స్వార్థ రాజకీయాలు చేయడం వలన నేను నిర?యం తీసుకున్నానన్నారు.గ్రామ నాయకుల స్వార్థపు ఆలోచనల వల్ల నేను ఈ నిర?యాన్ని తీసుకోవడం జరిగిందన్నారు.నేను ఏ పార్టీకి అమ్ముడు పోలేదనీపార్టీ అంటే,మునుగోడు ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి అంటే ఇష్టం అని పార్టీని వీడే ఆలోచన అస్సలు లేదన్నారు.

## సర్పంచ్, ఉప సర్పంచ్ లకు సన్మానం



**గుండాల, మేజర్ న్యూస్**ః మండల కేంద్రంలో నూతనంగా గెలిచిన సర్పంచ్ ఉప సర్పంచ్ దేవన బోయిన ఐలయ్య భార్గవి దంపతులు ఉపసర్పంచ్ ఆవుల సాయిప్రసాద్ కు టెంపుల్ సిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా టెంపుల్ సిటీ సభ్యులు మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా పరిపాలన సాగించి మండలంలో నే ఆదర్శ గ్రామంగా గుండాల మండల కేంద్రాన్ని తీర్చిదిద్దాలని కోరారు ఇందులో భాగంగా సభ్యులందరూ సన్మాన కార్యక్రమం లో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గిరికాతుల శ్రీనివాస్ ఆవుల సురేందర్ ఆవుల శ్రీనివాస్ వన్ ఆవుల శ్రీనివాస్ టు సూదగాని బాల కృష్ణఉమేష్ బిక్షపతి బొల్లం శ్రీహరి రామచంద్రు సాయి తేజ ఆవుల శివకుమార్ హరికృష్ణతదితరులు పాల్గొన్నారు.

# బీహార్ సిఎం నితీష్ కుమార్ పై కేసు నమోదు చేయాలి

## ముస్లిం మహిళ లోకానికి బహిరంగ క్షమాపణ చెప్పాలి

**హుజూర్ నగర్ టౌన్, మేజర్ న్యూస్:** హుజూర్ నగర్ ముస్లిం సోదరులు శుక్రవారం పోలీస్ స్టేషన్ వద్ద ఆందోళన చేసి ఈ సందరరేగా పలువురు ముస్లిం మైనార్టీ రాష్ట్ర నాయకులు ఎండి.అజీజ్ పాషా ఎంఎ అబ్దుల్ మజీద్,ఎస్.కె మన్సూర్ అలీలు మాట్లాడుతరాజ్యాంగబద్ధమైన బీహార్ రాష్ట్ర ముఖ్యం మంత్రి పదవిలో ఉన్న నితీష్ కుమార్ ఈనెల 15 తేదీన బీహార్ రాష్ట్రం పాట్నాలో ఆయుష్ డాక్టర్ నియామక పత్రాలు అందజేయుప్రభుత్వ కార్యక్రమంలో ఒక యువ ముస్లిం మహిళ డాక్టర్ యొక్క నకాబ్,హిజాబ్ ను ముఖ్యమంత్రి లాగే ప్రయత్నిస్తూ హిజాబ్ ను కిందికి లాగినాడు ఒక ముస్లిం మహిళను కించపరిచి హేళన చేసినాడు ముఖ్యమంత్రి నితీష్ కుమార్పదవిలో ఉండి విచక్షణ మరచి చట్టాన్ని,రాజ్యాంగ నియమ నిబంధనల సూత్రాలను భారత రాజ్యాంగంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలోని ఆర్టికల్ 29 ని మైమరచి కావా లని దురుద్దేశంతో ఇట్టి చర్యల కు పాల్పడిముస్లిం మహిళా సమాజాన్ని కించపరిచిన సీఎం నితీష్ కుమార్ ఆయన మానసిక ఆరోగ్యం పై పలు అనుమానాలు ఉన్నాయని వారు అన్నారుఅన్నారు. కూడా ఒక మనిషే కదా అతని తోబుట్టువులు ఉంటారుగా ఇదేనా మీరు మహిళలకు ఇచ్చే గౌరవం ఇదేనా అని ఈ సందరరేగా ప్రశ్నించారు. భారత రాజ్యాంగంలో మతా,వాక్కు వస్త్రాదరణ స్వేఛనే కలిగి ఉన్నప్పటికీ నితీష్ లాంటి నాయకుల వలన రాజ్యాంగం ఉన్నత స్థితిని అస్తిత్వాన్ని కోల్పోతుందని మత విద్వేషాలను రెచ్చగొడు.. ముస్లిం మహిళ




లోకాన్ని చులకన చేస్తూ స్టేజ్ మీద ఉన్న మిగతా నాయకులు నవ్వుతూ హేళన తో అనుచిత గా ప్రవర్తించిన నితీష్ కుమార్ పై వెంటనే చట్టపరిన చర్యలు తీసుకొని కేసు నమోదు చేయాలని, అలాగే ముస్లిం మహిళా లోకానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని ముస్లిం సోదరులు డిమాండ్ చేస్తూ స్టేషన్ హౌస్ ఆఫీసర్ సురేష్ కుమార్ కి వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ పెద్దలు,నాయకులు అబ్దుల్ ఖాదర్ సాబ్,రహీం భాయ్,జాకీర్ భాయ్ సిరాజ్,నాగుల్ మీరా,ఖయ్యూం ఇబ్రహీం,సోహెల్,ఖాదర్ భాయ్, రషీద్ భాయ్,రియాజ్,జానీ భాయ్, చోట షఫీ,జానీ మియా,ఇమ్రాన్అలీ లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## నాయకులను సస్పెండ్ చేయాలని తీర్మానం



**మర్రిగూడ, మేజర్ న్యూస్:** మండలంలోని మేటిచందాపూర్ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భీఆర్ఎస్ పార్టీ సిద్ధాంతాలను పక్కకు పెట్టి వ్యతిరేకంగా పనిచేసిన సీనియర్ లీడర్లు చెరుకు లింగం గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు ఐతగోని అశోక్ లను సస్పెండ్ చేయాలని కోరుతూ గ్రామానికి చెందిన ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు జనరల్ బాడీ సమావేశం నిర్వహించి తీర్మానించారు. సర్పంచ్ అభ్యర్థి గా ఏరుకొండ అబ్బయ్యను పార్టీ మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే. బహిష్కరణ విషయాన్ని శుక్రవారం పార్టీ మునుగోడు ఇంచార్జ్ కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి వివరించినట్లు వారు తెలిపారు. ఎంతటి సీనియర్ నాయకులైన పార్టీ నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే ఉపేక్షించేది లేరని కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి చెప్పినట్లు వారు తెలిపారు.

## జిల్లా విస్తృతస్థాయి సమావేశాలను విజయవంతం చేయాలి



**రామన్నపేట, మేజర్ న్యూస్:** ఈనెల 21 వలిగొండలో జరగనున్న తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యుటిఎఫ్) యాదాద్రి భువనగిరి జిల్లా విస్తృతస్థాయి సమావేశాలను విజయవంతం చేయాలని జిల్లా కార్యదర్శి కంచి రవికుమార్ ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మునిపంపులలో ఆహ్వాన పత్రాలు ఆవిష్కరిస్తూ ఈ సమావేశాలకు రాష్ట్రనాయకులు రానున్నారని, విలువైన విషయాలను తెలియజేస్తారని అన్నారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికై అందరం కలిసి ఉద్యమాలు చేపట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. కావున ఉపాధ్యాయులంతా జిల్లా విస్తృతస్థాయి సమావేశాలకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు, ఈకార్యక్రమంలో పాల్గొన్న వారు మండల కోశాధికారి కర్నె త్రివేణి ప్రసాద్, ఉపాధ్యాయులు రేవతి, ఎ ఎ,మంజుల, తిరుమలరెడ్డి, వెంకటేశ్వర్లు, మనోహర్, మంజుల, అమరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలలకు ఉచితంగా డిజిటల్ టీవీల పంపిణీ



**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్:** ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో డిజిటల్ విద్య కొనసాగేందుకు స్మార్ట్ టీవీ లనుశుక్రవారం యాదగిరిగుట్ట మండలంలోని జడ్పీహెచ్ఎస్ యాదగిరి పల్లి పీడబ్ల్యూ లో టిటిఏ తెలుగు అమెరికన్ తెలుగు అసోసియేషన్ పోర్ట్లాండ్ అధ్యక్షులు బండారు మయూర్ రెడ్డి దాతగా మండలంలోని అన్ని ప్రాథమిక పాఠశాలలకు టిటిఏ సేవా డేస్ 2025లో భాగంగా (డిజిటల్ స్కూల్) స్మార్ట్ టీవీ డిస్ట్రిబ్యూషన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిటిఏ సేవా డేస్ కమిటీ అధ్యక్షులు మల్లీపెద్ది నవీన్ రెడ్డి, సేవా డేస్ కోఆర్డినేటర్ కంది విశ్వ, ఇండియా సేవా డేస్ కోఆర్డినేటర్ బీరం మధుకర్ రెడ్డి, సేవ డేస్ అడ్వైజర్ డాక్టర్ ద్వారాకాంత రెడ్డి, సేవ డేస్ అడ్వైజర్ వెంకన్న, సురేష్, సేవ డేస్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ గణేష్, మాధవ్, వీరమనేని, ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ నరసింహ, ఇంటర్నేషనల్ సర్వీస్ డైరెక్టర్ దూదిపాల జ్యోతి రెడ్డి, డేస్ చైర్ విజయపాల్ రెడ్డి, డేస్ చైర్ మోహన్ రెడ్డి, పట్వాడా, డేస్ కోచ్ బర్త్ రెడ్డి, టెన్త్ అనివర్సరీ చైర్ డి ఎల్ ఎన్ రెడ్డి, కానారేన్స్ చైర్ ప్రవీణ్ చింత, పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ శ్రీమతి శరత్ యామిని, ఎంపీపీ చీర శ్రీశైలం పాల్గొన్నారు.

## గుండ్లోరిగూడెం ఉపసర్పంచిగా గడగోటి రమణమ్మ ఏకగ్రీవం



**మునుగోడు,మేజర్ న్యూస్:** మునుగోడు మండలం గుండ్లోరి గూడెం గ్రామం ఉప సర్పంచ్‌గా గడగోటి రమణమ్మ రాంబాబు ఏకగ్రీవమయ్యారు. శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యాలయం లో చండూరు ఆర్డీవో వందనపు శ్రీదేవి, తహసీల్దార్ నెలపట్ల నరేష్,మండల అభివృద్ధి అధికారి గంగుల యుగంధర్ రెడ్డి,గ్రామ ప్రత్యేక అధికారి మణిదీప్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉప సర్పంచ్ ఎన్నికలో వార్డు సభ్యులు ఆమెను ఎన్నుకున్నారు. దీంతో ఉప సర్పంచ్ గా గడగోటి రమణమ్మ రాంబాబుకు అధికారులు ధ్రువీకరణ పత్రం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఇటీవల నిర్వహించిన గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో రెండో వార్డు సభ్యురాలుగా ఘనవిజయం సాధించి,నేడు గ్రామ ఉపసర్పంచిగా ఎన్నికైన గడగోటి రమణమ్మ రాంబాబుకు గ్రామ నూతన సర్పంచ్ జంగిలి సునీత సాంబయ్య తో పాటు పలువురు వార్డు సభ్యులు, గ్రామస్తులు ఆమెకు హృదయపూర్వక హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ నాపై నమ్మకంతో 2వ వార్డు గ్రామ ప్రజలు ఆదరించి, సభ్యురాలుగా గెలిపించడంతోనే నేడు ఉప సర్పంచ్ గా అవకాశం వచ్చిందని హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలి పారు.గ్రామ సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ గా నేను గ్రామ ప్రజలకు ఎల్ల ప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజా సేవే లక్ష్యంగా పనిచేస్తామన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ఆకస్మిక తనిఖీ



**రామన్నపేట, మేజర్ న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మిక తనిఖీ చేశారు ఈ సందరరేగా ధాన్యం కొనుగోలు విషయంలో ఎందుకు ఆలస్యం అవుతుంది కాంటాలు వేయడం ఎందుకు ఆలస్యం జరిగింది అంటూ అసంతృప్తి వెల్లడించారు అనంతరం ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేశారా రైతుల అకౌంట్లో డబ్బులు జమ అయ్యాయా కాలేదా అంటూ సెంటర్ ఇన్చార్జిని ప్రశ్నించారు ఆయన వెంట రామన్నపేట తహసిల్దార్ లాల్ బహుదూర్, ఏపిఎం జానీ, వెలుగు సిసి గోగు వెంకటేశం, నర్సిరెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ కు అంగన్వాడీలు ఘన సన్మానం



**తిరుమలగిరి, మేజర్ న్యూస్ :** తిరుమలగిరి మండలం తాటిపాముల గ్రామ సర్పంచ్ గా గెలిపొందిన బోయపల్లి కిషన్ ను తాటిపాముల గ్రామంలోని అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు శుక్రవారం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు సునీత, భూషణమ్మ పుష్పలత, విమల, ఆయాలు పాల్గొన్నారు.

## మహేష్‌గౌడ్ ని కలిసిన బీర్ల ఐలయ్య



**యాదగిరిగుట్ట మేజర్ న్యూస్:** హైదరాబాద్ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు (ఎంఎల్సీ) మహేష్ కుమార్ గౌడ్ ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య శుక్రవారం రోజు మరా హృదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందరరేగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి ప్రసాదాన్నిఆయనకు అంద జేశారు. ఇటీవల ఆలేరు నియోజకవర్గంలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలుచుకోవడంలో బీర్ల అయిలయ్య వీరి కీలక పాత్ర పోషించినందుకు, మహేష్ కుమార్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. అలాగే ఎల్లవేళలా పార్టీ కోసం నిరంతరం కృషి చేస్తున్న ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ని ప్రత్యేకంగా అభినందించారు.కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని ఈ సందరరేగా పిలుపునిచ్చారు.

# ఉపాధి హామీ చట్టాన్ని నీరుగార్చడమే బీజేపీ లక్ష్యం

**ఆలేరు, మేజర్ న్యూస్:**ఆలేరు పట్టణంలో శుక్రవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో 2025 మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్ట సవరణను వ్యతిరేకిస్తూ చట్ట సవరణ కాపీలను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు ఎంఎ ఇక్బాల్,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జూకంటి పౌలు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం గత 11 సంవత్సరాలుగా ఉపాధి హామీ చట్టాన్ని నీరుగార్చేందుకు అనేక కుట్రలు పన్నుతోందని ఆరోపించారు.2005లో కమ్యూనిస్టు పార్టీల పోరాటాల ఫలితంగా "పనైనా చూపండి %--% కూడు అయినా పెట్టండి" అనే నినాదంతో దేశవ్యాప్తంగా జరిగిన ఉద్యమాల వల్ల మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులోకి వచ్చిందని తెలిపారు.ఈ పథకం ద్వారా వలస వెళ్లాల్సిన కార్మికులు తమ స్వస్థలాల్లోనే ఉపాధి పొందే అవకాశం కలిగిందన్నారు.చట్టం ప్రకారం సంవత్సరానికి 100 రోజుల పని కల్పించాల్సి ఉండగా, బీజేపీ ప్రభుత్వం 50 నుంచి 60 రోజులకే పరిమితం చేసిందని విమర్శించారు.పాత చట్టంలో యంత్రాల వినియోగం 10 శాతానికి మించకూడదని ఉండగా,దాన్ని 60 శాతానికి పెంచడం పేదల నోట్లో మట్టి కొట్టడమేనని అన్నారు.యంత్రాల ద్వారా పనులు చేయిస్తే పేదలకు ఉపాధి ఎలా దొరుకుతుందని ప్రశ్నించారు?అలాగే పాత చట్టంలో ఉపాధి హామీ ఖర్చుల్లో 90 శాతం కేంద్రం, 10 శాతం రాష్ట్రం భరించాల్సి ఉండగా,నూతన సవరణలో రాష్ట్ర వాటాను 40 శాతానికి పెంచడం వల్ల రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పథకాన్ని ముందుకు తీసుకెళ్లలేని పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వాలు వ్యతిరేకించినప్పటికీ కేంద్ర ప్రభుత్వం మొండిగా ఈ చట్ట సవరణను అమలు చేసిందని ఆరోపించారు.ఈ సవరణపై పార్లమెంటరీ స్థాయి



కమిటీ ఏర్పాటు చేసి చర్చించాలని ప్రతిపక్షాలు కోరినా,నియంతృత్వ పద్ధతిలో చట్టాన్ని ఆమోదింపజేశారని అన్నారు.మహాత్మా గాంధీ పేరుతో ఉన్న ఈ పథకాన్ని దెబ్బతీస్తే,ఉపాధి హామీ ద్వారా లబ్ధి పొందిన కోట్లాది కుటుంబాలు రానున్న రోజుల్లో బీజేపీ పాలకులకు తగిన బుద్ధి చెబుతాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మోరిగాడి రమేష్, మోరిగాడి చంద్రశేఖర్,వడ్డేమాన్ బాలరాజు,సూదగాని సత్యరాజయ్య,తాళ్లపల్లి గణేష్,బొప్పిడి యాదగిరి,కాసుల నరేష్,యాసారపు ప్రసాద్,బొమ్మకంటి లక్ష్మీనారాయణ,కారే రాజు, బర్ల సిద్దులు, ఎండి.ఖలీల్, ఎండి.అఖిల్,ఘనగాని రాజు,మొరిగాడి అంజయ్య,మొరిగాడి అశోక్,మధ్య బోయిన ఉప్పలయ్య, సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి బిడ్డకు ఐదు కొలువులు..



**గరిడేపల్లి, మేజర్ న్యూస్:** పేదరికాన్ని జయించి.. ఒకేసారి ఐదు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన యువకుడు. పేద కుటుంబంలో పుట్టి.. అనేక కష్ట, నష్టాలకు ఒడ్చి.. పట్టుదలతో అనుకున్న లక్ష్యాన్ని సాధించిదు.. ఒకటి కాదు రెండు కాదు.. ఏకంగా ఐదు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాడు. సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కీతవారిగూడెం గ్రామానికి చెందిన కీత లక్ష్మీనారాయణ/తండ్రి మట్టయ్య, రాష్ట్ర ప్రభుత్వం గురువారం రాత్రి విడుదల చేసిన గ్రూప్ -3 ఫలితాలలో ఆడిటర్ గా జాబ్ సాధించాడు. తన తండ్రి ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తూ కష్టపడడం చూసి ఎలాగైనా ప్రభుత్వ కొలువు సాధించాలనే ఆశయంతో ప్రభుత్వ ఉద్యోగానికి సిద్ధమై కష్టపడి చదివి ఐదు ప్రభుత్వ ఉద్యోగాలను సాధించినట్లు చెబుతూ భావోద్వేదానికి గురయ్యాడు.ఈ సందర్భంగా చుట్టుపక్కల ప్రజలు స్నేహితులు కొలువు సాధించడం పట్ల అభినందించారు.

## ముగ్గురు ఉప సర్పంచ్ లు ఏకగ్రీవం...!





**మర్రిగూడ, మేజర్ న్యూస్:** మండలంలోని మూడు గ్రామాల ఉపసర్పంచ్ లు పెండింగ్లో ఉండగా శుక్రవారం ముగ్గురు ఏకగ్రీవం అయ్యారు. వారిలో మర్రిగూడ ఉప సర్పంచ్ గా మహేశ్వరం రమేష్, మేటిచందాపురం ఉప సర్పంచ్ గా కుంభం వేణుగోపాల్ రెడ్డి, ఎర్రగండ్లపల్లి ఉప సర్పంచ్ చామకూర కిష్టమ్మ, ఎన్నికల రిటర్నింగ్ అధికారి సమక్షంలో ఏకగ్రీవయ్యారు. వీరి ఏకగ్రీవం పట్ల సంబంధిత సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్, వీరమల్ల శిరీష లోకేష్ గౌడ్, పదం రవి, వారికి శుభాకాంక్షలు తెలిపారు. కాగా మండలంలో కొట్టాల గ్రామ సర్పంచ్ కల్లెట్ల లింగయ్య, కమ్మగూడ గ్రామ సర్పంచ్ రమావత్ విజయ ఏకగ్రీవమయ్యాయి. తమను ఏకగ్రీవం చేసిన వార్డు సభ్యులకు, గ్రామ ప్రజలకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## నిరుపేద విద్యార్థులకు ఉచిత విద్యను అందిస్తా..!




**మర్రిగూడ, మేజర్ న్యూస్:** నిరుపేదరికంతో బాధపడుతూ చదవలేని స్థితిలో ఉన్న విద్యార్థులకు తనకు సంబంధించిన కళాశాలలో డిగ్రీ విద్యతో పాటు హాస్టల్ వసతి కల్పిస్తానని మేటి చందాపురం గ్రామ ఉపసర్పంచ్ కుంభం వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉప సర్పంచ్ ఏకగ్రీవమైన సందర్భంగా మేటి చందాపురం గ్రామ ప్రజానీకానికి వార్డు సభ్యులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తమను ఆశీర్వదించిన గ్రామ ప్రజలను దృష్టిలో ఉంచుకొని గ్రామ అభివృద్ధికి బాటలు వేస్తానని ఆయన ప్రకటించారు. సమాజంలో చదువుకుంటే గౌరవం లభిస్తుందని ప్రతి ఒక్కరు ఉన్నతంగా చదవాలనే ఉద్దేశంతో చదువు విలువ తెలిసిన వ్యక్తిగా నిరుపేద విద్యార్థులకు ఉచిత డిగ్రీ విద్యతో పాటు హాస్టల్ సౌకర్యాన్ని అందిస్తానని కుంభం వేణుగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ అవకాశాన్ని గ్రామీణ నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## సర్పంచిని సన్మానించిన రేగట్టె



**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని శేరు బావి గూడెం గ్రామంలో ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ బత్తుల అనంతరెడ్డి, మరియు ఉప సర్పంచ్ సంతోష్ రెడ్డిని, (మాజీ ) నల్లగొండ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టే మల్లికార్జున్‌రెడ్డి సన్మానించి, ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. తన ఎన్నికకు సహకరించిన గ్రామ పెద్దలకు, వార్డ్ మెంబర్లకు, ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో మాజీ సర్పంచ్ సత్తిరెడ్డి, కరుణాకర్ రెడ్డి శంకర్ రెడ్డి,బొల్లెద్దు సైదులు,పాల్గొన్నారు.

## ఇండిపెండెంట్ సర్పంచ్‌కు ఘన సన్మానం



**మునగాల మేజర్ న్యూస్ :** ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో నర్సింహ పురం గ్రామ పంచాయతీ ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసి సర్పంచ్ గా విజయం సాధించిన వేమూరి సత్యనారాయణ ను శుక్రవారం ఆయన నివాసం లో ఘనంగా సన్మానించిన ఆకుపాముల గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్. విలాస కవి వసుంధర రమేష్ రాజు , ఈ కార్యక్రమంలో ఆకుపాముల మాజీ సర్పంచ్ కేసగాని వెంకటేశ్వర్లు. మాజీ ఎంపి టీసీ లు జిల్లా వెంకటేశ్వర్లు. చింతల శ్రీనివాస్. ఆకుపాముల నూతన ఉప సర్పంచ్ కేసగాని నాగేశ్వరరావు. వార్డు సభ్యులు పచిపాల బాలకృష్ణ, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు కాసాని వెంకటనారాయణ గౌడ్, పోలంపల్లి వీరబాబు పాల్గొన్నారు.

## యూరియా యాప్‌పై అవగాహన సమావేశం



**ఆలేరు,మేజర్ న్యూస్:** ఆలేరు మండలంలోని గొలనుకొండ రైతు వేదికలో వ్యవసాయ శాఖ అధికారులు యూరియా యాప్‌పై అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ యూరియా పంపిణీలో పారదర్శకత కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ప్రత్యేకంగా ఫర్టిలైజర్ యాప్‌ను రూపొందించిందని తెలిపారు.ఈ యాప్ 22వ తేదీ నుంచి అందుబాటులోకి రానుండగా,అదే తేదీ నుంచి యూరియా అమ్మకాలు పూర్తిగా యాప్ ద్వారానే జరుగుతాయని వెల్లడించారు. రైతులు,డీలర్లు సహకరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ షాకేరా,ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్‌కి సన్మానం



**గరిడేపల్లి, మేజర్ న్యూస్:** గరిడేపల్లి మండలం వెలిదండ గ్రామపంచాయతీకి జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచిగా ఎన్నికైన చిన్నగాని సాంబయ్య ని తెలంగాణ రాష్ట్ర కల్లుగీత పనివారాల సంఘం రాష్ట్ర నాయకులు పాలకూరి బాబు శాలువాతో సత్కరించి వెలిదండ గ్రామపంచాయతీని అభివృద్ధి పథంలో నడిపించుటలో ముందుండాలని గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామ ప్రథమ పౌరుడిగా మీ సేవలు అందించాలని కోరినారు సర్పంచ్ తో పాటు వార్డ్ నెంబర్లు గా ఎన్నికైన గీత కార్మిక కుటుంబానికి వచ్చిన వారినీ కూడా సన్మానించి సత్కరించడం జరిగింది ఈ సందర్భంలో హుజూర్నగర్ పట్టణ గిరిజన సంఘ నాయకులు సోమ గాని రాములు వీరితోపాటు వీసాల వెంకటేశ్వర్లు గుండు ఎల్లయ్య వెలుగోటి నరసింహారావు మామిడి నరహరి గుండు వెంకటేశ్వర్లు కాంగ్రెస్ నాయకులు కందుల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## జూనియర్ అసిస్టెంట్ గా ఎంపికైన సాయిచందు



**హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ విడుదల చేసిన గ్రూప్ -3 ఫలితాల్లో మండలంలోని కర్మాయలగూడెం గ్రామానికి చెందిన కీత సాయి చందు జూనియర్ అసిస్టెంట్గా ఎంపిక అయ్యారు .ఈ సందర్భంగా సాయి చందును గ్రామ పెద్దలు అభినందించారు.

# ఉపాధి హామీ పథకాన్ని సాధారణ పథకంగా మార్చే మార్చే కుట్ర

**తిరుమలగిరి, మేజర్ న్యూస్:** గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుతున్న ఉపాధి హామీ పనుల ద్వారా ఉపాధి పొందుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో కేంద్రం తేవాలనుకుంటున్న చట్టాన్ని వ్యతిరేకిస్తున్నామని జై భీమ్ జై బాబు జై సంవిధాన్ మండల కన్వీనర్ ఎర్ర యాదగిరి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు బుధవారంఒక.ప్రకటన చట్ట బద్ధత హక్కుల ఆధారిత వ్యవస్థను బడ్జెట్ పరిమితులతో సాధారణ పథకంగా మార్చే కుట్ర జరుగుతుందన్నారు. ఏలాంటి జవాబుదారితనం లేని బడ్జెట్ పరిమితులతో కూడిన ఒక సాధారణ పథకంగా మార్చాలనుకోవడం బాధాకం మన్నారు. ఈ బిల్లు లోని సెక్షన్ 5( 1) ప్రకారం కేంద్రం ఒకవేళ ఏదైనా ప్రాంతాన్ని గ్రామీణ ప్రాంతంగా నోటిపై చేయక పోతే ఆ ప్రాంత ప్రజలకు ఉపాధి హక్కుగా లభించ దని, ప్రస్తుత ఉపాధి హామీ చట్ట స్వభావం మౌలిక లక్ష్యాన్ని తీవ్రంగా దెబ్బతీస్తుందని, కేంద్రం తీసు కొచ్చే పథకం గ్యారంటీ లేనిదని తె లిపారు. ఉపాధి హామీ పేరును తొలగించడం కేంద్ర ప్రభుత్వంలో ఉన్న బిజెపికి తగదన్నారు. పేద ప్రజల కోసం అనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధి హామీ పథకం తీసుకొస్తే పేరును ఈరోజు బీపీ ప్రభుత్వం పేరును మార్చాలని చూస్తు న్నదని, మార్చినట్లయితే కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. వామపక్ష నాయకుల సూచనలతో ఉపాధి హామీ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి మోడీ, హెూం మంత్రి హమీషా కుట్రలతో కొన్ని రాష్ట్రాల పేద ప్రజలపై భారం మోపడానికి చూసు



న్నారని చెప్పారు. ప్రభుత్వ సంస్థలైన బిఎ స్ఎన్ ఎల్. పోస్టల్ ఇంకా పరిశ్రమలు వాట న్నింటినీ ప్రై వేటు పరం చేస్తూ అంబానీ లాంటి వారికి ఆదాని లాంటి వారికి ధారా దత్తం చేస్తున్నాదని తెలిపారు.

# వీరమల్ల అరుణ్ కుమార్ ని సన్మానించిన సంజయ్ దాస్ గౌడ్



**చిట్యాల, మేజర్ న్యూస్:** ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో చిట్యాల మండలంలోని నేరడ గ్రామ ఇండిపెండెంట్ సర్పంచి అభ్యర్థిగా పోటీ చేసి 830 ఓట్లు సాధించిన వీరమల్ల అరుణ్ కుమార్ ను తెలంగాణ మలిదశ ఉద్యమ కారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కూనూరు సంజయ్ దాస్ ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా సంజయ్ దాస్ గౌడ్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు యువకుడు వీరమల్ల అరుణ్ కుమార్ పార్టీలు, రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజల మద్దతుతో ఒక్క రూపాయి ఖర్చు చేయకుండ, పంపిణీ చేయ కుండ, మద్యం పంపిణీ చేయకుండ 830 ఓట్లు సాధించి రెండో స్థానంలో ఉండటం నేటి యువతకు కొత్తతరం రాజకీయ నాయకులకు ఆదర్శం అన్నారు. ఈ సందర్భంగా వీరమల్ల అరుణ్ కుమార్ మాట్లాడుతూ, గ్రామ ప్రజల ఆశీ ర్వాదం నాకెంతో శక్తినిచిందని. నేను ఎల్లప్పుడూ మీ అందరి కోసం కష్టపడ తాను అన్నారు. అభివృధి,పారదర్శకత,సేవ నా లక్ష్యాలు అని తెలిపారు. గ్రామ ప్రజలతో ఇంటింటికీ తిరిగి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తానని, ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు.ఈ సన్మాన కార్యక్ర మంలో తెలంగాణ మలిదశ ఉద్యమకారులు జోగు లింగస్వామి, వెల్దుర్తి రాజు, మణికంఠ, మచ్చి తదితరులు పాల్గొన్నారు.

# వీధిదీపాల హామీని నిలబెట్టుకున్న వార్డు మెంబర్ రహీం



**హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో మిత్రపక్షాలు బలపరిచిన టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన షేక్ రహీం ఎన్నికల సమయంలో తనను వార్డు మెంబర్ గా గెలిపిస్తే ఒకటో వార్డులో వీధి దీపాలను ఏర్పాటు చేస్తానని ఓటర్లకు హామీ ఇవ్వడం జరిగింది.కాగా గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఒకటో వార్డులో 33 ఓట్ల మెజార్టీతో రహీమ్ ను ఓటర్లు గెలిపించారు. ఓటర్లకు ఇచ్చిన హామీ మేరకు శుక్రవారం ఆ వార్డులో తన సొంత ఖర్చులతో ఎల్ఈడి వీధి దీపాలను ఏర్పాటు చేయడం జరిగింది. దీంతో ప్రజలు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# గ్రామాల అభివృద్ధికి పాటుపడాలి



**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:** మిర్యాలగూడనియోజకవర్గంలోని పలు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ తరుపున గెలుపొందిన పలువురు సర్పంచులు శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోని ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ సర్పంచ్లను శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఎన్నికలలో పోటీ చేసి ఓడిపోయిన సర్పంచ్ అభ్యర్థులను వెన్ను తట్టి ధైర్యం చెప్పారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకొని వెళ్ళాల న్నారు. గ్రామపంచాయతీ ఎన్నికలలో పోటీ చేసి ఓటమి చెందిన అభ్యర్థులు నిరుత్సా హపడకుండా ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల నుపరిష్కరించాలన్నారు. గెలుపొందిన సర్పంచులు ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామ పంచాయితీ ల అభివృద్ధి ధ్యేయంగా అందరిని కలుపుకొని ముందుకు పోవాలన్నారు.

# జాతీయ మెగా లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి

**హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్:** ఈ నెల 21వ తేదీన జరగనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని సీఐ చం మందరాజు విజ్ఞప్తి చేశారు.జాతీయ మెగా లోక్ అదాలత్ ద్వారా త్వరితగతిన, ఇరువైపుల సమ్మతితో సమస్యలను పరిష్కరించుకునే అవకాశం అందుబాటులో ఉందని తెలిపారు. రాజీ చేసుకునే



అవకాశమున్న వివిధ రకాల కేసులు క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదాలు, ఆస్తి విభజన కేసులు, వైవాహిక జీవితం, కుటుంబ సమస్యలకు సంబంధించిన కేసులు, డ్రంకన్ డ్రైవ్, మోటారు వాహన చట్ట ఉల్లంఘనలు, చెక్ బౌన్స్ కేసులు, బ్యాంకు రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం మొదలగు కేసులు పరిష్కరించుకోవచ్చు అని వివరించారు. కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని వృథా చేసుకోవద్దన్నారు. న్యాయశాఖ అందిస్తున్న ఈ అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని సూచించారు.

# కన్నేకల్ పంచాయతీ బిఆర్ఎస్ పార్టీ కైవసం

## సర్పంచ్ సర్నాల నాగరాజు యాదవ్

## ఉపసర్పంచ్ గోగుల మౌనిక





**మిర్యాలగూడ మేజర్ న్యూస్:** నాగార్జున సాగర్ నియోజక వర్గ పరిధిలోని మాడ్గు ల పల్లి మండలం కన్నే కల్గ్రామపంచా యతీ కి జరిగిన ఎన్నికలలో 8 వార్డులకు గాను బిఆర్ఎస్ పార్టీ బల పరిచిన అభ్యర్థులు 4 వార్డులలో విజయం సాధించారు .కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు 4 వార్డులలో గెలుపొందారు. గ్రామపంచాయతీలో 1011 ఓటర్లకు గాను 976 మంది ఓటర్లు ఎన్నికలలో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకు న్నారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి వంగాల అనిల్ కుమార్ రెడ్డి కి 387 ఓట్లను సాధించాగా ఇండిపెండెంట్లు గా పోటీ చేసిన ముగ్గురికి కలిపి 16 ఓట్లు వచ్చాయి.బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి సర్నాల నాగరాజు యాదవ్ 573 ఓట్లను సాధించి తన సమీప ప్రత్యర్థి అనిల్ కుమార్ రెడ్డి పై 186 ఓట్ల ఆదిక్యంతో విజయం సాధించారు. ఈ సందరరేగా సర్పంచ్ సర్నాల నాగరాజు యాదవ్ ఉప సర్పంచ్ గోగుల మౌనిక లు మాట్లాడుతూ కన్నేకల్ గ్రామ పంచాయతీ ఎన్నికలలో తమ ను ఆదరించి ఆశీర్వదించి ఓటువేసి గెలిపించిన గ్రామ పంచాయతీ ప్రజలకు వార్డు సభ్యులకు ఎల్లవేళలా అందు బాటులో ఉండి గ్రామ పంచాయతీ సమగ్రాభివృద్ధికి సమన్వ యంతో తమవంతు కృషి చేస్తామన్నారు. ఇంతటి ఘన విజయాన్ని అందించిన గ్రామ ప్రజలకు వార్డు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# మేటి చందాపురాన్ని ప్రథమ స్థానంలో ఉంచుతాం...!



**మఠిగూడ ,మేజర్ న్యూస్:** మేటిచందా పురం గ్రామపంచాయతీని అభివృద్ధి విషయంలో మండలంలోని ప్రథమ స్థానం లో ఉంచుతామని నూతనంగా ఎంపికైన సర్పంచ్ రవి, ఉప సర్పంచ్ కుంభం వేణుగోపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో వారు విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. మేటి చందాపురం సర్పంచ్ స్థానానికి పోటీ ఎక్కువగా ఉన్నా గాని గ్రామ ప్రజలు తనపై నమ్మకం ఉంచి సర్పంచిగా నిలబెట్టినందుకు ప్రజలకు సేవ చేసి రుణం తీర్చుకుంటానని పదం రవి పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి విషయంలో వెనకకి తగ్గేదే లేదంటూ ప్రభుత్వం నుండి నిధులు తెచ్చి మండలంలోనే మేటి చందాపురం గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందు ఉంచుతానని సర్పంచ్ పద0 రవి తెలిపారు. అనంతరం ఉపసర్పంచ్ కుంభం వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ తనకు కష్టం విలువ తెలుసునని మొదటిసారి ప్రజాక్షేత్రంలో వచ్చిన తనను గ్రామ ప్రజలు ఆశీర్వదించి ఏకగ్రీవం చేసినట్లు ఆయన తెలిపారు. అహర్నిశలు గ్రామ అభివృద్ధికై పోరాడుతామని అంతేకాకుండా గ్రామంలో ఇంటర్మీడియట్ కంప్లీట్ చేసిన విద్యార్థులతో పాటు మండల వ్యాప్తంగా నిరుపేద విద్యార్థులకు డిగ్రీ చదివే ఆసక్తిగల విద్యార్థులకు తనకు సంబంధించిన కళాశాలలో విద్యా బోధనలతో పాటు హాస్టల్ సౌకర్యం ఉచితంగా కల్పిస్తామని నేటి చందాపురం ఉపసర్పంచ్ కుంభం వేణుగోపాల్ రెడ్డి ప్రకటించారు.

# ఘనంగా సంకీర్తన కార్యక్రమం



**హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని లింగగిరి శ్రీ సీతారామ చంద్రస్వామి దేవాలయం నందు ధనుర్మాసం సందరరేగా ఆలయ పాలకమండలి కార్యనిర్వహణ అధికారి ప్రధాన అర్చకులు ముడుంబై దామోదరాచార్యులు ఆధ్వర్యంలో హుజూర్ నగర్ శ్రీ అన్నమయ్య భజన మండలి బృందం సభ్యులచే భక్తి భజన సంకీర్తన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు.బృందం సభ్యులు ఆలపించిన రామనామ కీర్తనలు భక్తుల్ని విశేషంగా ఆకటుకున్నాయి. ప్రధాన అర్చకులు దామోదరా చార్యులు మాట్లాడుచూ అంతరించి పోతున్న హిందూ సనాతన సాంప్రదాయ ధర్మాన్ని కాపాడుట కొరకు అన్నమయ్య భజన మండలి బృందం సభ్యుల కీర్తనలు సమాజానికి ఎంతో ఉపయోగపడుతున్నాయని ప్రశంసించినారు. కార్యక్రమంలో భజన మండలి పెద్దలు బాచిమంచి కొండయ్య, అనంతలక్ష్మి,చప్పిడి బిక్షం ఆకుల రాము రజిని వెన్న పద్మ ,దామెర అనంతలక్ష్మి పారేపల్లిసరస్వతి,పెద్దిపుష్ప రమణచారి పాల్గొన్నారు.

# మోత్కూరు మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక చొరవ

## ఎమ్మెల్యే మందుల సామేల్



**మోత్కూర్,మేజర్ న్యూస్:** మోత్కూరు మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపనున్నట్లు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు. శుక్రవారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం సమీపంలో ఉన్న క్రీడా ప్రాంగణానికి సంబంధించి ప్రహరీ గోడ నిర్మాణ పనులకు అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డితో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో మినీ స్టేడియం నిర్మాణం కోసం దాతలు 6 ఎకరాల భూమిని ప్రభుత్వానికి అందించారని, ఈ 6 ఎకరాలలో 2 ఎకరాలు కస్తూర్బా బాలికల విద్యాలయానికి కేటాయించగా, మిగతా భూమి ప్రభుత్వ వినియోగంలో లేకపోవడంతో భూముల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని తిరిగి స్వాధీనం చేసుకునే ప్రయత్నం దాతలు చేశారని తెలిపారు. ఈ వ్యవహారంపై హైకోర్టు స్పష్టంగా నాలుగు ఎకరాల భూమి ప్రభుత్వానిదేనని తీర్పు ఇచ్చిందని, కోర్టు తీర్పును అందరూ గౌరవించాల్సిన బాధ్యత ఉందన్నారు. క్రీడాకారుల అవసరాలను ద ృష్టిలో పెట్టుకుని క్రీడా ప్రాంగణానికి ప్రహరీ గోడ నిర్మాణం కోసం కలెక్టర్ ఎం.డీ.ఎఫ్ నిధుల నుంచి రూ.15కోట్లను కేటాయించారని తెలిపారు. ఈనిధులతో వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించి, త్వరితగతిన పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులను ఆయన ఆదేశించారు. భవిష్యత్‌లో ఇండోర్ స్టేడియం నిర్మాణానికి సుమారు రూ.15 కోట్ల నిధులు అవసరమవుతాయని ఆ నిధులను ముఖ్యమంత్రి ద ృష్టికి తీసుకుపోయి తాను ప్రత్యేకంగా క ృషి చేస్తానని హామీ ఇచ్చారు. మండలంలో ప్రభుత్వ భూములు ఎక్కడ గుంట భూమి ఉన్న ఆ భూములను కాపాడాలని తహశీల్దార్ జ్యోతి కి సూచించారు. ఈ క్రీడా ప్రాంగణంలో తక్షణమే బోర్ వేయా లని. మున్సిపల్ కమీషనర్ సతీష్ కుమార్‌ను ఎమ్మెల్యే ఆదేశించారు. అనం తరం అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ భూములను క్రాపాడుకోవడం అధికారుల బాధ్యత అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ తీపిరెడ్డి గోపాల్ రెడ్డి,రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ గుర్రం లక్ష్మీ నర్సింహ్మారెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, కస్తూర్బాబాలికల విద్యాలయం ఎస్. ఓ. యాదమ్మ,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు అవిశెట్టి అవిలిమల్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పోచం జగన్, పన్నాల శ్రీనివాస్ రెడ్డి యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి మందుల సురేష్ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్, ఉపాధ్యక్షులు పురుగుల నర్సింహ్మ , నాయకులు పోలినేని స్వామి రాయుడు, బయ్యని రాజు, పల్లపు సమ్మయ్య, సోషల్ మీడియా మండల, పట్టణ కన్వీనర్లు పాలోజు శేఖరా చారి, బందెల రవి తదితరులు పాల్గొన్నారు.

## గెలిచిన అభ్యర్థులను సన్మానించిన ఒంటెద్దు నరసింహారెడ్డి



**గరిడేపల్లి, మేజర్ న్యూస్ః** హుజూర్నగర్ నియోజకవర్గంలోని గరిడేపల్లి మండలంలో బిఆర్ఎస్‌రాష్ట్ర నాయకులు నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి పర్యటించి మండలం వ్యాప్తంగా గెలిచిన బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచి, వార్డు సభ్యులను శాలువాతో సత్కరించి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈసందర్భంగావారు మాట్లాడుతూ హుజూర్నగర్ లోని గరిడేపల్లి మండలంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచులు, వార్డు సభ్యులు అత్యంత మెజారిటీతో గెలవడం అత్యంత గర్వకారణమని, తద్వారా వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అత్యంత ప్రజాదరణతో ప్రభుత్వం ఏర్పరుస్తుందని తెలిపారు. ఈ సందరరేగా... నియోజకవర్గ నాయకులు డాక్టర్ కె ఎల్ ఎన్ రెడ్డి గారు, మండల పార్టీ అధ్యక్షులు గుగులోతు క ృష? నాయక్ గారు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి గారు, సీనియర్ నాయకులు మాశెట్టి శ్రీహరి గారు, మాజీ ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు గెలిచిన సర్పంచ్ వార్డు సభ్యులు పార్టీ ముఖ్య నేతలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్

**మునుగోడు,మేజర్ న్యూస్:** మునుగోడు మండలం గుండ్లోరి గూడెం గ్రామం ఉప సర్పంచ్ ఎన్నిక శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో అధికారుల సమక్షంలో నిర్వహించారు. ఈ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో గుండ్లోరి గూడెం 6వ వార్డు సభ్యులుగా గెలిచిన వర్రె సింహాద్రి బిఆర్ఎస్ పార్టీ అనుబంధంగా గెలిచిన అభ్యర్థికి ఉప సర్పంచ్ గా బలపరచి ఓటు వేసినందుకు మండల కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు గుండ్లోరి గూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బోల్లం మహేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ఎస్పిఎఫ్ సిబ్బందికి సిపిఆర్‌పై అవగాహన



**నాగార్జునసాగర్, మేజర్ న్యూస్:** నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్ కమల నెహ్రూ ఏరియా ఆసుపత్రిలో ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ హరిక ృష? ఆధ్వర్యంలో నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు సంబంధించిన స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బందికి సిపిఆర్, ప్రథమ చికిత్సలపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందరరేగా డాక్టర్ రష్మీ సిపిఆర్ అనే విధానాన్ని ఎప్పుడు చేయాలి, ఎలా చేయాలి, ఏ పరిస్థితిలో చేయకూడదు మొదలగు వివరాలను ఎస్‌పిఎఫ్ సిబ్బందికి ప్రాక్టికల్గా వివరించారు. దీంతోపాటు పాముకాటు, తేలు కాటు గురైనప్పుడు అత్యవసర పరిస్థితిలలో ఎలా స్పందించాలనే వివరాలను తెలియజేశారు. డాక్టర్ నాగేంద్రబాబు అవసరమైనప్పుడు ప్రథమ చికిత్సను ఎలా అందించాలనే విషయాలను తెలియజేశారు. ఆసుపత్రిలోని ఇంటిగ్రేటెడ్ కౌన్సిలింగ్,టెస్టింగ్ సెంటర్ కౌన్సిలర్ మంచా నాయక్ హెచ్ఐవి, ఎయిడ్స్ ల పై అవగాహన కల్పించారు. ఈ సందరరేగా స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఆర్ ఐ లు శ్రీనివాసరావు, ప్రతాప్ నాయుడులు మాట్లాడుతూ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు తమ సిబ్బందికి సిపిఆర్, ఫస్ట్ ఎయిడ్‌లపై నిపుణులచే అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించమన్నారు. సిపిఆర్ లాంటి అత్యవసర చికిత్స విధానాలపై పూర్తి స్థాయిలో అవగాహన ఉంటే అవసరమైనప్పుడు ప్రాణాపాయ స్థితి నుండి కాపాడవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు సర్కిల్ కార్యాలయ సూపర్డెంట్ దుర్గాప్రసాద్, ల్యాబ్ టెక్నీషియన్సు అంజయ్య, వీర బాబు, రాజు, ఎస్‌పి ఎఫ్ ఎస్ఐ వెంకటేశ్వర్లు, ఏ ఎస్ ఐ లు మహమూద్, కె ఆర్ రెడ్డి, అంబూ చౌహన్, శ్రీనివాసరావు లా తో పాటు సాగర్ జెన్కో, సాగర్ డ్యాం భద్రత సిబ్బంది పాల్గొన్నారు.

## యూరియా బుకింగ్ మొబైల్ యాప్ రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**చింతపల్లి, మేజర్ న్యూస్ః**యూరియా కోసం రైతులు ఎరువుల దుకాణం ల వద్ద బారులు తీరాల్సిన అవసరం లేదు. రైతులు వారికి అవసరం అయిన యూరియాను ఈ నెల 20 వ తారీకు నుంచి ఆన్లైన్ యాప్ ద్వారాబుక్ చేసుకొని తీసుకోవచ్చు అని మండల వ్యవసాయ అధికారి పి. శ్రావణ్ కుమారి అన్నారు.రైతులు వారికి ఉన్న సాగుభూమి ప్రకారం యూరియా తీస్కోవచ్చు. కౌలు రైతులు భూమి యజమాని వివరాలు నమోదు చేసి తద్వారా యూరియా పొందవచ్చు .రైతులు తమ ఇంటి నుంచే మొబైల్ లో యాప్ ద్వారా తమకు కావలసిన యూరియా ను బుక్ చేసుకోవచ్చు. రైతులు యాప్ లో తమకు నచ్చిన డీలర్ ని ఎంచుకుని బుక్ చేసుకునే అవకాశం ఇచ్చింది. బుక్ చేసుకున్న తర్వాత బుకింగ్ ఐడి వస్తుంది.. ఐడి తో పాటు, రైతు పాసుబుక్, ఆధార్ తీసుకుని బుక్ చేసుకున్న డీలర్ దగ్గరకు వెళ్లి యూరియా తీసుకోవచ్చు. మొబైల్ లో ప్లే స్టోర్ నుంచి యూరియా యాప్ ని డౌన్లోడ్ చేసుకోవాలి. యాప్ లో రైతు పాసుబుక్ నంబర్ నమోదు చేస్తే ఆధార్ లింక్ ఉన్న మొబైల్ నంబర్ కి ఓటిపి వస్తుంది. దీనిని నమోదు చేసిన తర్వాత రైతుల భూమి విస్తీర?ం, పంటల సాగు వివరాల ఆధారంగా ఎన్ని బస్తాల యూరియా బుక్ చేసుకోవచ్చు అనేది కనిపిస్తుంది. యూరియా బుకింగ్ లో ఏమైనా సమస్యలు ఉన్నా, సందేహాలు ఉన్నా స్థానిక వ్యవసాయ అధికారులను సంప్రదించవచ్చు అని ఆమె అన్నారు.

## మైనంపల్లి గ్రామ సర్పంచిగా ఎన్నికైన కొర్ర రాంసింగ్ నాయక్



**దేవరకొండ, మేజర్ న్యూస్:** దేవరకొండ మండలం మైనంపల్లి గ్రామ సర్పంచిగా యువజన కాంగ్రెస్ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షుడు ఎమ్మెల్యే బాలునాయక్ ప్రధాన అనుచరుడు కొర్ర రాంసింగ్ నాయక్ తన సమీప అభ్యర్థి దేవిపై 37 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.యువజన కాం గ్రెస్‌లో చురుకైనపాత్ర పోషించిన రాంసిం గ్. అనేక పోరాటాలు చేశారు. ఎమ్మెల్యే బాలు నాయక్ ప్రధాన అనుచరుడిగా ఉన్నారు.

## గండ్రవాణిగూడెం ఉప సర్పంచ్ గా కొణతం కళావతి



**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:** మిర్యాలగూడ నియోజకవర్గం మాడ్గులపల్లి మండలంలోని గంర్డ వాణిగూడెంర్ గామపంచాయతీ ఉపసర్పంచ్ గా కొణతం కళావతిసత్యనారాయణరెడ్డి ఏకగ్రీవంగాఎన్నికయ్యారు. గ్రామ పంచాయతీలో 8వార్డులకు గాను 5వార్డు లలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు వార్డు సభ్యులుగా గెలుపొందారు. 3 వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు వార్డు మెం బర్లుగా విజయం సాధించారు. ఉపసర్పంచ్ స్థానానికి జరిగినఎన్నికల్లో గ్రామ పంచాయతీ 8వ వార్డు నుండి గెలు పొందినబిఆర్ఎస్ పార్టీ వార్డు సభ్యురాలు కొణతం కళావతి సత్యనారాయణరెడ్డి ని వార్డు సభ్యులు ఉప సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందరరేగాఆమెమాట్లాడుతూ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ అభ్యర్థిగాబలపరిచినబిఆర్ఎస్ పార్టీనాయకు లకు సహక రించిన గ్రామపంచాయతీ వార్డు సభ్యులకు క ృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామపంచాయతీ సర్పంచ్ వార్డు సభ్యులతో కలిసి గ్రామ అభివ ృద్ధి కోసం తన వంతు క ృషి చేస్తానన్నారు.

## రక్తదానంతో ప్రాణదానం



**హుజూర్ నగర్ టౌన్, మేజర్ న్యూస్:**హుజూర్ నగర్ ప్రయివేట్ ఆస్పత్రినందు రంగా నాయక్ అనే పేషెంట్ కి రక్తం తక్కువగా ఉండడంతో అత్యవసరంగా ఏబి పాజిటివ్ బ్లడ్ కావాలని సతీష్ జనచైతన్య ట్రస్ట్ సభ్యులు పారా సాయి, పిల్లి శివశంకర్ లను సంప్రదించగా. వెంటనే స్పందించడం ట్రస్ట్ ఉపాధ్యక్షులు పిల్లి శివశంకర్ స్వయంగా హాస్పిటల్ వద్దకు ఏబి పాజిటివ్ బ్లడ్ రక్తదానం చేయడం జరిగింది. ఈ సందరరేగా జనచైతన్య ట్రస్ట్ ఉపాధ్యక్షుడు పిల్లి శివశంకర్ మాట్లాడుతూ... శరీరంలో తప్ప క ృత్రిమంగా ప్రయోగశాలలో తయారు చేయలేని, మానవ శరీరంలో అత్యంత ముఖ్యమైనది రక్తం. నిరంతరం రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి, గరిణీ మహిళలకు, తల సేమియా వ్యాధిగ్రస్తులకు, ఇలా నిరంతరం ఎక్కడో ఒక చోట రక్తం అవసరమని వింటూనే ఉంటాం కానీ రక్తదానం వెనకడుగు వేస్తూ మనకెందుకులే అనుకుంటాం ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయడం వల్ల రక్తదాతకు మేలు జరుగుతుందని మనకందరికీ తెలుసు మన రక్తదానం వేరొకరికి ప్రాణదానంగా భావిస్తూ ఇలా రక్తదానం మేము స్వయంగా చేస్తూ, రక్తదానం చేయడం పట్ల యువతకు అవగాహన కల్పిస్తూ,మిత్రులతో కలిసి రక్తదానం చేపిస్తూ ముందుకు సాగుతున్నాం అన్నారు.

# గ్రామ పారిశుద్ధ్య కార్మికులకు స్వెటర్లు బహుకరణ

**నూతనకల్,మేజర్ న్యూస్:**
మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు పాత సూర్యాపేట గ్రామానికి చెందిన,ప్రాథమిక పాఠశాల ఎర్రపహాడ్ గ్రామంలో ఉపాధ్యాయుడిగా పనిచేయుచున్న సామ సవేందర్ రెడ్డి శుక్రవారం స్వెటర్లు బహుకరించారు. ఈ సందర్భంగా సవేందర్ రెడ్డి మాట్లాడుతూ నిరంతరం గ్రామ అభివృద్ధి కోసం శ్రమిస్తూ,విపరీతమైన చలిలో వణుకుతూ సేవలందిస్తున్న గ్రామ పారిశుధ్య కార్మికుల పరిస్థితులను అర్థం చేసుకొని సుమారు పదివేల రూపాయల విలువైన చలి వస్త్రాలను గ్రామపంచాయతీ కార్యాలయంలో అంద జేసి నట్లు వారు తెలిపారు. స్వెటర్లు అందజేసిన ఉపాధ్యాయుని కార్మికులు శాలు వాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నకిరేకంటి శంభయ్య,పూజల కోటి, బండి చంద్రయ్య,యాస యుగేందర్ రెడ్డి,పారిశుద్ధ కార్మికులు,పాల్గొన్నారు.



## కురుమేడు సర్పంచ్ కు శుభాకాంక్షలు



**చింతపల్లి, మేజర్ న్యూస్:** చింతపల్లి మండలం కుర్మేడ్ గ్రామ సర్పంచ్ గా విజయం సాధించిన కంబాలపల్లి .చెన్నమ్మ లాలయ్య ని అభినందించి, శాలువాలతో బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ .రవీంద్ర కుమార్ సత్కరించారు. ఈ సందరరేగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎవరు అధైర్య పడవద్దు అని, వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వం అని అన్నారు. ప్రతి ఒక్కరూ, ప్రతి కార్యకర్త బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి గురించి క ృషి చేయాలని ఆయన అన్నారు. వచ్చే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో రాష్ట్రంలోని నల్గొండ జిల్లా ప్రధమ స్థానంలో ఉంచాలని ఆయన అన్నారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కుంభం. శ్వేతా శ్రీశైలం గౌడ్, వార్డు నెంబర్లు, కార్యకర్తలు తదితరులు అన్నారు.

## కంప చెట్ల తొలగింపు

**తుంగతుర్తి మేజర్ న్యూస్**



మండల పరిధిలోని అన్నారం గ్రామంలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న కంప చెట్లను తొలగించే కార్యక్రమాన్ని నూతన సర్పంచ్ కుంచాల శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం ప్రారంభించినారు. ఈ సందర్భంగా అతడు మాట్లాడుతూ తనను గెలిపిస్తే ప్రజలకు ఇచ్చిన గ్రామ అభివృద్ధికి సంబంధించిన హామీలలోని మొదటి కార్యక్రమమైన అన్నారం క్రాస్ రోడ్డు నుండి గ్రామం వరకు సుమారు మూడు కిలోమీటర్ల దూరంలో రోడ్డు కు ఇరువైపులా ఉన్న కంపచెట్లను తొలగించే కార్యక్రమమును తన సొంత నిధులతో ప్రారంభించడం జరిగిందని అన్నారు. ప్రజలకు సేవ చేయడం నాకు చాలా సంతోషంగా ఉందని అన్నారు .అదేవిధంగా ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు తాను చేస్తానన్న గ్రామ అభివృద్ధికి సంబంధించిన ఏ జెండాలోని అన్ని పనులను పూర్తి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని అన్నారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ దొంగరి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ చిత్తలూరు సోమశేఖర్ , సరిత, మట్టి పల్లి వెంకట్, పోతరాజు, తన్నీరు యాదగిరి, బింగి వెంకటేష్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దేవస్థానానికి రేకుల షెడ్డు దాత శ్రవణ్



**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్:** నార్కెట్ పల్లి మండలం చిన్న నారాయణపురం గ్రామ శివారులో స్వయంభుగా వెలసి కోరిన కోరికలు తీరుస్తూ కొలువుదీరిన శ్రీ శంభు లింగేశ్వర స్వామి దేవస్థానం నందు శ్రీ మాత్రే శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారికి 20 పిట్ల పొడవు 14. ఫీట్ల వెడల్పు రేకుల షెడ్ నిర్మించి శుక్రవారం అమావాస్యను పురస్కరించుకొని శ్రీమాత్రే శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారికి పూజా కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకొని అనంతరం తన కుమారుడు. లిక్షిత్. జన్మదిన వేడుకలు స్వామివారి సన్నిధిలో జరుపుకున్న భక్తులు నార్కట్ పల్లి మండలం ఎల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన తోటకూరి శ్రవణ్ కుమార్ ధర్మపత్ని లలిత గార్లు వారికి దేవస్థానం పక్షాన శాలువాలతో సత్కరించి అభినందనలు తెలియ జేసిన దేవస్థాన అభివృద్ధి కమిటీ సభ్యుల ఆలయ అర్చకులు సైదాచార్యులు. అనంతరం తీర్థప్రసాదాలు దేవస్థానం తరపున అందించారు.

## ఉప సర్పంచ్ ఎన్నిక సక్రమంగా జరగలేదు

**మర్రిగూడ ,మేజర్ న్యూస్:**



మండలంలోని రా0రెడ్డిపల్లి గ్రామపంచాయతీకి సంబంధించి ఉపసర్పంచ్ ఎన్నిక సక్రమంగా నిర్వహించలేదని వార్డు సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఉప సర్పంచ్ ఎన్నుకునే పేపర్ మీద ఆర్ఓ చెయ్యి అడ్డు పెట్టి మోసపూరీతంగా సంతకం పెట్టించిన ఆర్ఓపై చర్యలు తీసుకోవాలని (8)మంది వార్డు మెంబర్లు డిమాండ్ చేస్తున్నారు. మోసపురీతంగా జరిగిన ఈ ఉప సర్పంచ్ ఎన్నికను రద్దు చేసి అందరి వార్డు మెంబర్స్ సమక్షంలో ఉపసర్పంచ్ ఎన్నికను నిర్వహించాలని అధికారులను కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు లపంగి మహేందర్, నిరంజన్, డబ్బు యాదయ్య, పగిళ్ల యాదమ్మ, నాగిళ్ల అంజమ్మ, కొత్త లింగస్వామి, పగిళ్ల డవలమ్మ, లపంగి మహేందర్, ఎరుకల నిరంజన్ గౌడ్, వల్లపు హైమా ఉన్నారు.

## సర్పంచ్ జీడిమడ్ల సైదులుకు మండల విద్యాశాఖ ఘన సన్మానం

**మునుగోడు,మేజర్ న్యూస్:**



మండలంలోని చీకటిమామిడి గ్రామ సర్పంచ్‌గా జీడిమడ్ల సైదులు ఇటీవల నిర్వహించిన గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన సందర్భంగా శుక్రవారం మండల విద్యాశాఖ కార్యాలయంలో మండల విద్యాధికారి, విద్యాశాఖ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, మండలంలోని ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు, సహచర సీఆర్పీలు అధిక సంఖ్యలో పాల్గొని నూతన సర్పంచ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ అభివృద్ధి, ముఖ్యంగా విద్య, మౌలిక వసతులు, పాఠశాలల అభివృద్ధిలో సర్పంచ్‌గా సైదులు కీలక పాత్ర పోషించాలని వారు ఆకాంక్షించారు. ప్రజల మద్దతుతో ఎన్నికైన సర్పంచ్‌గా గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు తన వంతు కృషి చేస్తానని సర్పంచ్ జీడిమడ్ల సైదులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల విద్యా అధికారి తలమల్ల మల్లేశం ప్రధానోపాధ్యాయులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఎంఆర్సి సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ మెగాలోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి



**చింతపల్లి మేజర్ న్యూస్:** ఈ నెల 21 వ తేదీన జరగనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని నాంపల్లి సీఐ డీ .రాజు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ మెగా లోక్ అదాలత్ ద్వారా త్వరితగతిన, ఇరువైపుల సమ్మతితో సమస్యలను పరిష్కరించుకునే అవకాశం అందుబాటులో ఉందని తెలిపారు. రాజీ చేసుకునే అవకాశమున్న వివిధ రకాల కేసులు క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదాలు,ఆస్తి విభజన కేసులు, వైవాహిక జీవితం, కుటుంబ సమస్యలకు సంబంధించిన కేసులు, డ్రంకన్ డ్రైవ్, మోటారు వాహన చట్ట ఉల్లంఘనలు, చెక్ బౌన్స్ కేసులు, బ్యాంకు రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం మొదలగు కేసులు పరిష్కరించుకోవచ్చు అని తెలిపారు. కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని వృథా చేసుకోవద్దన్నారు. న్యాయశాఖ అందిస్తున్న ఈ అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని సూచించారు. సర్కిల్ పరిధిలోని నాంపల్లి ,మర్రిగూడ, చింతపల్లి ప్రజలు సద్విని చేసుకోవాలని ఆయన అన్నారు.

## విద్యుత్ వినియోగదారులు సహకరించాలి

**నార్కెట్ పల్లి, మేజర్ న్యూస్:** నేడుఉదయం 07:00 గంటల నుండి 1:00 గంటల వరకు నార్కెట్ పల్లి టౌన్ లో రోడ్ వైడనింగ్ వర్క్లో భాగంగా రోడ్డు కి ఇరువైపులా ట్రాన్స్ఫార్మర్స్ మరియు కరెంటు వైర్స్ షిఫ్టింగ్ చేయడానికి నార్కెట్ పల్లి టౌన్ లో పవర్ సప్లై నిలిపి వేయడం జరుగుతుంది కావున విద్యుత్ వినియోగదారులు ప్రజలు గమనించి సహకరించగలని మండల ఏ.ఇ కే.చంద్ర శేషగిరిరావు గురువారం పత్రికా విలేకరులకు తెలిపారు .